www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శనివారం 13, సెప్టెంబర్ 2025 పేజీలు 4



# రోడ్డు తెగిపోయే..

# రాకపోకలు నిలిచిపోయే..

## బిల్లులు సగం సగం..రోడ్డు ఆగమాగం–శాశ్వత పరిష్కారం చూపరా?

## బీసీ పొలిటికల్ జేఏసీ ఛైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):

రోడ్డు తెగిపోయి.. రాకపోకలు నిలిచిపోతున్నా ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోరా..? అని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రశ్నించారు. శుక్రవారం పెబ్బేరు మున్సిపాలిటీ చెలిమిల్ల – శేరుపల్లి సమీపంలో తెగిపోయిన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాగుపై బ్రిడ్జి నిర్మాణం పూర్తికాకపోవడంతో నిన్న కురిసిన వర్షానికి రోడ్డు తెగిపోయి రహదారి అస్తవ్యస్తమై... ప్రజల ప్రయాణం గందరగోళంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 50 గ్రామాల ప్రజలు, పెబ్బేరు, ఇతర దూరప్రాంతాలకు వెళ్లే ఎంతో మంది విద్యార్థుల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయన్నారుచేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవటంతోనే బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయటంలో కాంట్రాక్టరు శ్రద్ధ చూపటం లేదని, స్థానిక ఎమ్మెల్యే, మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక దృష్టి సారించి కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు చెల్లించి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయించి ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు దేవర శివ, రాఘువేందర్ గౌడ్, చెలిమిల్ల రామన్ గౌడ్,యశ్వంత్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## మర్రికుంట చెరువు నుండి వరద నీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు చేపట్టాలి..

అధికారులను ఆదేశించిన కలెక్టర్

2





## నేడు జాతీయ లోక్ అదాలత్

రాజీమార్గమే

రాజ మార్గం

ఎస్సై క్రాంతి కిరణ్‌హా

3

## మిల్లర్లు సీఎంఆర్ ధాన్యాన్ని త్వరగా ఇవ్వాలి

అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మదనపూర్‌లోని

వాసవి ఇండస్ట్రీస్ రైస్ మిల్లును ఆకస్మిక తనిఖీ

2



నేటి ఫోకస్ న్యూస్



# రాజీ మార్గమే.. రాచమార్గం!

(మొదటి పేజీ తరువాయి)

సివిల్ తగాదా, ఆస్తి విభజన, కుటుంబ పరమైన నిర్వహణ, రోడ్డు ప్రమాదాలు, చిన్నచిన్న దొంగతనాలు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, న్యూసెన్స్, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసుల వంటి వాటిని రాజీ పడేలా కోర్టు కానిస్టేబుల్లు చొరవ చూపాలని సూచించారు.

# మర్రికుంట చెరువు నుండి వరద నీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు చేపట్టాలి

## -అధికారులను ఆదేశించిన కలెక్టర్



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా మర్రికుంట చెరువు నుంచి నీరు సజావుగా వెళ్లేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ మర్రికుంట చెరువు బండ్ ను సందర్శించి అక్కడ నుంచి నీటి ప్రవాహ మార్గాలను, పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు, అధికారులతో మాట్లాడి కాల్వ ప్రవహించే మార్గాన్ని పరిశీలించారు.

కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా మర్రికుంట చెరువు నుంచి నీరు సజావుగా వెళ్లేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటి ప్రవాహానికి ఇబ్బంది లేకుండా కాలువ నిర్మాణం చేపట్టాలని సూచించారు. రానున్న రోజుల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతం చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.

డిజిటల్ లైబ్రరీ సేవలను వినియోగించుకోవాలి : కలెక్టర్

జిల్లాలోని నిరుద్యోగ యువత, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

శుక్రవారం జిల్లా గ్రంథాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ గ్రంథాలయానికి వచ్చిన పాఠకులకు పలు సూచనలు చేశారు. డిజిటల్ గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న సేవల గురించి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ గ్రంథాలయం ద్వారా పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే అభ్యర్థులకు కావాల్సిన అన్ని రకాల సమాచారం, దినపత్రికలు, ఆన్లైన్ క్లాసులు అందుబాటులో ఉన్నాయని వీటిని ఆసక్తి కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లా గ్రంథాలయం భవనం మొదటి అంతస్తు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. భవన నిర్మాణ విషయంలో అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంకు మేనేజర్ శివప్రసాద్, సాయి, ఇంజనీరింగ్ అధికారులు, స్థానికులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# భూ ఆక్రమణదారుపై చర్యలు తీసుకోవాలి

## -ప్రభుత్వ భూమిని కాపాడాలని విజ్ఞప్తి

## -సర్వేయర్ వేసిన హద్దులు తొలగింపు సరికాదు



**పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 11**

ప్రభుత్వం నిరుపేదలకు కేటాయించిన భూమిని ఆక్రమించి సరిహద్దులను తొలగించడం సరికాదు. భూమిని భూమిని కాపాడాలని మండల కేంద్రానికి చెందిన డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు కోరుతున్నారు. భూమిని ఆక్రమించడానికి ప్రయత్నించడమే కాకుండా, కేసులతో ఇబ్బందులకు గురి చేస్తున్న ఆక్రమణదారుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమిని రక్షించాలని కోరుతూ గురువారం తహసీల్దార్ వీరగంటి మహేందర్‌కు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. అనంతరం కాలనీవాసులు చిలుక సోమయ్య, సుంకరి ఏసయ్య మాట్లాడుతూ .. పెద్దవంగర సర్వే నెంబర్ 50/1లో 6.14 ఎకరాలు, సర్వే నెంబర్ 50/2లో 2.30 ఎకరాల భూమిని పేదల ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. అయితే, ఓ వ్యక్తి ఆ భూమిని ఆక్రమించుకోవడంతో పాటు ప్రహరీ గోడ నిర్మించడానికి ప్రయత్నిస్తున్నారని చెబుతున్నారు. 2025 ఫిబ్రవరి 6న రెవిన్యూ అధికారులు, గ్రామ పెద్దల సమక్షంలో సరిహద్దులు వేసినా, ఈనెల 8న ట్రాక్టర్‌తో వాటిని తొలగించి భూమిని చదును చేశారని తెలిపారు. దీనిపై ప్రశ్నించిన స్థానికులపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల కోసం ఎన్నో ఏళ్ల క్రితం పేదల కోసం కేటాయించిన ప్రభుత్వ భూమిని రక్షించాలని, ఆక్రమణదారుడిపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యకు శాశ్వత సరిహద్దులు ఏర్పాటు చేయాలని రెవిన్యూ అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు. కార్యక్రమంలో చిలుక వెంకన్న, చెరుకు సాలయ్య, జలగం నాగరాజు, రాంపాక ముత్తయ్య, చిలుక మధురమ్మ, జ్యోతి, శ్రీలత, యాకమ్మ, వినోద, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



# మిల్లర్లు సీఎంఆర్ ధాన్యాన్ని త్వరగా ఇవ్వాలి

## -అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



మిల్లుల ద్వారా ఎఫ్.సి.ఐ కు ఇవ్వాల్సిన సిఎంఆర్ ధాన్యాన్ని త్వరగా ఇవ్వాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. శుక్రవారం మదనపూర్ మండలంలోని వాసవి ఇండస్ట్రీస్ రైస్ మిల్లును అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

రైస్ మిల్లులో ఉన్న ప్రస్తుత నిల్వ ఉన్న ధాన్యం స్టాకులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా మిల్లుకు కేటాయించిన ధాన్యం, ఇప్పటి వరకు అప్పగించిన ధాన్యం, మిగిలి ఉన్న ధాన్యం నిల్వలను పరిశీలించారు. నిల్వలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి, ధాన్యం నిల్వల లభ్యత గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యాపారులతో మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఆదేశించారు.

జిల్లా పౌర సరఫరాల అధికారి (డీసీఎస్ఓ) కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాల మైసమ్మ పండుగ...

**తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 11**

వానకాల పంట పనులు ముగిసిన సందర్భంగా రైతులు సంప్రదాయ పద్ధతిలో ఘనంగా బాల మైసమ్మ తల్లి పండుగ జరుపుకున్నారు.

గురువారం మండలంలోని ఫతేపురం గ్రామంలో

బాల మైసమ్మ తల్లికి సమిష్టిగా ఏకపోతు బలి ఇచ్చి, పంటలు బాగుపడాలని, భవిష్యత్తులోనూ వ్యవసాయ పనులు సాఫీగా సాగాలని ప్రార్థనలు చేశారు.

డాక్టర్ యూనియన్ రైతులు, ట్రాక్టర్ యజమానులు కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఐచర్ ట్రాక్టర్ కంపెనీ డీలర్ సహకారం అందించడం విశేషం. రైతులు సమిష్టిగా పండగ వాతావరణాన్ని సృష్టించుకోవడంతో పాటు, సాంప్రదాయ ఆచారాలు, ఆనందోత్సాహాలు కలసి చోటుచేసుకున్నాయి.

ఈ కార్యక్రమంలో ఐచర్ ట్రాక్టర్ మార్కెటింగ్ మేనేజర్ నిఖిల్, డీలర్ నవీన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మల్లేష్, యాకేష్, మహేందర్, రాజేష్, సాయి, మధుసూధనరెడ్డి, రామ్మోహన్, యకన్న, వెంకటరెడ్డి, సోమరాజ్, సంతోష్‌తో పాటు గ్రామంలోని అనేక మంది రైతులు పాల్గొన్నారు.

# నిస్వార్థ ప్రజా నాయకుడు ఓంకార్

## ఎం సి పి ఐ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 12

జీవిత చరమాంకం వరకు పీడిత ప్రజల పక్షాన పోరాడిన మద్ది కాయల ఓంకార్ నిస్వార్థ ప్రజా నాయకుడని ఎం సిపిఐ (యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పేర్కొన్నారు.







ఎం సిపిఐ వ్యవస్థాపకుడు మద్దికాయల ఓంకార్ శతజయంతి సందర్భంగా ఎం సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ లోని తిరుమల గార్డెన్ లో 'తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం%-%ఓంకార్ పాత్ర 'అనే అంశంపై రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించారు.

ఈ సదస్సుకు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అధ్యక్షత వహించగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు గొల్లపల్లి నాగయ్య, సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటీ సభ్యులు గుర్రం విజయ్ కుమార్ లతో కలిసి గాధగోని రవి కీలకోపన్యాసం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....

వెట్టిచాకిరీని నిర్మూలించాలి, దున్నేవానిదే భూమి అనే నినాదాలతో ప్రజల ముందుకు వచ్చి ఆంధ్ర మహాసభలో 15 ఏళ్ల ఓంకార్ వలెంటీర్గా చేరి తరువాతి పోరాటంలో తుపాకీ చేతపట్టి నిజాం పాలనకు ఎదురొడ్డి పోరాడారన్నారు.

1972 నుంచి 83 వరకు మూడుసార్లు సీపీఎం నుంచి, 1985 నుంచి 1994 వరకు రెండుసార్లు ఎంసీపీఐ(యు) నుంచి మొత్తం ఐదుసార్లు (22 సంవత్సరాలు) నర్సంపేట ప్రజలు ఓంకార్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారని గుర్తు చేశారు. సాగుభూమి, సాగునీరు, ఇళ్ల స్థలాల పంపిణీ, మిగులు భూముల పంపకం, తాగునీరు, నిరుద్యోగ సమస్య, కార్మికుల, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ ప్రజలచే అసెంబ్లీ టైగర్ గా మన్ననలందుకున్నారన్నారు.

తెలంగాణ సాయుధ పోరాటాన్ని బీజేపీ హిందూ, ముస్లిం కొట్లాటగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందన్నారు.

ఈ కుట్రలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఓంకార్ స్ఫూర్తితో పేద ప్రజల పక్షాన ఎం సిపిఐ నికార్సుగా నిలబడుతుందన్నారు.

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య మాట్లాడుతూ....

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఓంకార్ పాత్ర కీలకమని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని పతాక స్థాయికి తీసుకువెళ్లడంలో ఆయన ఎనలేని కృషి చేశాడన్నారు.

అడవులపై ఆదివాసులకే హక్కులు ఉండాలని నినాదించాడని తెలిపారు. ఓంకార్ స్ఫూర్తితో కమ్యూనిస్టు ఉద్యమాలకు మద్దతుగా నిలవాలని కోరారు. సాయిధ పోరాటానికి సంబంధం లేని బిజెపి విమోచన పేరుతో ప్రజలను మభ్యపెడుతుందన్నారు.

సదస్సు అనంతరం తొర్రూరు పట్టణంలో పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సదస్సులో ఎంసిపిఐ నియోజకవర్గ ఇంచార్జ్ గుగులోత్ అరుణ్ నాయక్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పాయం చిన్న చంద్రన్న, న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గౌని ఐలయ్య,

ఎం సి పి ఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, నాయకులు మంద రవి వనం సుధాకర్ కుంభం సుకన్య వాస్కుల మట్టయ్య వరికుప్పల వెంకన్న పెద్దార రమేష్ ఎన్ రెడ్డి హంసా రెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు నూకల ఉపేందర్ కన్నం వెంకన్న కుసుంబ బాబూరావు, నాగెల్లి కొమురయ్య, గుండబోయిన చంద్రయ్య, మైదం శెట్టి రమేష్, వంగల రాగసుధ, గడ్డం నాగార్జున , కర్ర రాజిరెడ్డి, సావిత్రి , అనిల్ కుమార్, పల్లె మురళి , అంగడి పుష్ప, సాగర్ రాజా సాహెబ్, బుచ్చి రామయ్య, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో చేరనున్న జీపీవోలు

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 12



భూ భారతి చట్టం అమలులో భాగంగా మండలానికి 8 మంది జీపీవో లు వస్తున్నారు. వీరు త్వరలోనే విధుల్లో చేరనున్నారు. పెద్దవంగర గ్రామానికి వడ్లకొండ జ్యోతి, గంట్లకుంట- మద్దెల భాస్కర్, పోచంపల్లి - రెడ్డబోయిన ప్రకాశ్, చిన్నవంగర - మాటేటి అనూష, వడ్డెకొత్తపల్లి, పోచారం, కొరిపల్లి గ్రామాలకు బుచ్చిరామయ్య, చిట్యాల కట్టంకూరి సువర్ణ, బొమ్మకల్- ఎల్. సృజన, అవుతాపురం - కిన్నెర వనిత లు త్వరలోనే విధుల్లో చేరనున్నట్లు తహశీల్దార్ వీరగంటి మహేందర్ తెలిపారు.

# నేడు జాతీయ లోక్ అదాలత్

## రాజీమార్గమే రాజ మార్గం

## ఎస్సై క్రాంతి కిరణ్

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 12




నేడు జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై క్రాంతి కిరణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీ మార్గం రాజమార్గమని, కక్షలు, విద్వేషాలతో ఏమీ సాధించలేరన్నారు. రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో వైవాహిక కుటుంబ తగాదాలు, గృహహింస కేసులు, రోడ్డు ప్రమాద క్లెయిమ్స్, చెక్ బౌన్స్ దావాలు, వాణిజ్య వివాదాలు, ఆస్తి, ఉద్యోగ సంబంధమైన తగాదాలు, రుణ వసూళ్లు, భూమి,ఇల్లు పంపకాలు, భూసేకరణ, భూ ఆక్రమణ, ఇల్లు ఆక్రమణ వంటి పెండింగ్లో ఉన్న ఏ ఇతర సివిల్ కేసులైన పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు.

# ప్రాణ రక్షణలో 108 సిబ్బంది అపూర్వ సేవ

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 12



ఆత్మహత్యాయత్నం చేసిన ఓ ఆటో డ్రైవర్ ప్రాణాలను 108 సిబ్బంది సమయానికి స్పందించి కాపాడిన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన వడ్డెపల్లి రాంబాబు (38) ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఏ కారణం చేతనో తెలియదు గానీ పెద్దవంగరలో పురుగుల మందు సేవించి ఆటోలో స్పృహ తప్పి కుప్పకూలాడు. స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందజేయగా వారు 108 అంబులెన్స్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. సమాచారం అందుకున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ వనజ, పైలట్ సంపత్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని రాంబాబుకు ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం అతనిని తొర్రూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వైద్య సిబ్బంది సమయానికి స్పందించడంతో రాంబాబు ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డాడు.

# అనారోగ్యంతో మహిళ మృతి

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 12



మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల పరిధిలో ఓ మహిళ అనారోగ్యంతో మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై క్రాంతికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. కాన్వాయిగూడెం గ్రామానికి చెందిన తాండాల కళ్యాణి (30) కూలీ పనులు చేసుకుంటూ భర్త సతీష్‌తో పాటు ముగ్గురు చిన్నారులను పోషించేది. కొంతకాలంగా అనారోగ్య సమస్యలు, ఇటీవల జ్వరంతో బాధపడుతుండటంతో కుటుంబ సభ్యులు ఆమెను తొర్రూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలికి ముగ్గురు కుమార్తెలు ప్రియవర్షిని, దివ్యభాను, దివ్యశ్రీ ఉన్నారు. భర్త సతీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.